# వేట



— డేగా వి.ఆర్.రెడ్డి.

"మల్లీ' నువ్వింకా ఇంటికెళ్ళలేదా?" మంద లింపుగా ప్రశ్నించాడు ప్రతాప్. "మీకు భోజనాలెట్టి ఎడదామనుకుండాను 'అయ్యగారూ' అంటూ వినయంగా చెప్పింది 'మల్లి'.

రాత్రి తొమ్మిది గంటలైంది. అడవిదారిలో రెండు ఫర్లాంగులు నడిస్తేగాని 'గూడెం'లోని తన 'గుడిశె'కు చేరుకోలేదు 'మల్లి'. రాత్రి మంచమెక్కే సమయానికి ఇల్లు చేరకుంటే మగడు 'పులిరాజు' పెళ్ళాం మీద అలకతో చిన్నబుచ్చుకుంటాడు.

'మల్లి' ఫారెస్ట్ గెస్ట్‌హౌస్‌లో వంట మనిషిగా వుంటోంది. ఫారెస్ట్ ఆఫీసర్ ప్రతాప్ దయతలచడంతో ఆమెకీ వుద్యోగం దొరికింది. మామూలు రోజుల్లో అయితే ఆమెకేమంత పనుండదుగాని 'రేంజర్' లాంటి పెద్ద ఆఫీసర్లొచ్చినపుడు కాస్త పొద్దుపోతుంటుంది. అయినా 'మల్లి' వినమ్రంగా ఓర్పుగా తన పని తాను చేసుకుంటుంది. పైగా, ఆమె – కొత్త పెళ్ళికూతురు కూడా!

మంచి చెడులను అంచనా కట్టగలిగిన 'ప్రతాప్' మనసులో మెచ్చుకున్నాడు. "సార్? భోజనానికి రండి" అంటూ తన పైఅధికారి అయిన 'రేంజ్ ఆఫీసర్ ధనంజయ్'ను పిలిచాడు.

"ఇట్సాల్ రైట్" అంటూ 'ప్రతాప్'తో బయలుదేరాడు 'రేంజర్'.

టేబిల్‌మీద అన్నీ అమర్చింది మల్లి. తొలిసారిగా 'ధనంజయ్' కళ్ళు ఆమెను చూశాయి. అడవి అందాలను కుప్పబోసినట్లున్న సహజసిద్ధమైన ఆ యువతి అందం అతడ్ని ఆకట్టుకొంది.

ఆఫీసర్లు భోజనాలు చేయడం పూర్తికావడంతో తన పని ముగించుకొన్న 'మల్లి' ప్రతాప్ దగ్గర శెలవు పుచ్చుకొంది. మగడి మోటు సరసం గుర్తుకువచ్చి మరులు పెడుతుంటే తనువు తమకంతో అడవిదారిలో 'గూడెం' వైపు నడిచింది. దూరమవుతున్న కాలిగజ్జెల చప్పుళ్ళు 'ధనంజయ్' గుండెల్లో గుబులు పుట్టించాయి.

'ధనంజయ్' పెదాల మధ్య కాలుతున్న 'సిగరెట్ యాష్' క్రింద రాలింది.

"మిస్టర్ ప్రతాప్! ఎవరా అమ్మాయి?" కుతూహలంగా అడిగాడు.

"ఈ గెస్ట్‌హౌస్‌లో వంట మనిషి" ముక్తసరిగా చెప్పాడు 'ప్రతాప్'.

"ఎవరి తాలూకు....?" అస్పష్టంగా వుంది ధనంజయ్ కంఠం.

ఇది అధిక ప్రసంగమనిపించింది ప్రతాప్‌కు. "ఆమె – ఇక్కడ వంటమనిషి" స్పష్టంగా చెప్పాడు. రేంజ్ ఆఫీసర్ ధోరణిని మరల్చే వుద్దేశంతో....

"సర్! మన ప్రస్తుత ప్రోగ్రాం.... " అంటూ విధిని గుర్తుచేశాడు.

"ఎస్– ఎస్, యువార్ రైట్. వేటగాళ్ళ బారినపడిన జింకల కళేబరాలు ఏ ప్రాంతంలో కనిపించాయి". తన మూడ్‌ను మరల్చుతూ అడిగాడు 'ధనంజయ్! 'ప్రతాప్' తన దగ్గరున్న ఫారెస్ట్ 'ఏరియల్ మేప్' టేబిల్ మీదుంచి వివరంగా తెలియబరిచాడు.

"సర్! మన గెస్ట్‌హౌస్‌కు తూర్పు భాగంలో వున్న 'గూడెం'ను దాటుకొని ఒక కిలోమీటరు దూరం దట్టమైన అడవిలో చీకట్లో నడవాల్సి వుంటుంది. టార్చిలైట్‌ను ముందుకు ఫోకస్‌చేసే వీలులేదు. ఎందుకంటే, ఆ వెలుగువల్ల శత్రువు మనల్ని తప్పదారి పట్టించే అవకాశం వుంది. పైగా, మనవెంట సిబ్బంది వుంటే మన ప్రోగ్రాం ఫెయిలయ్యే అవకాశం వుంది. నమ్మకస్తులైన నలుగురు 'గార్డు'లను గూడెం శివార్లలో వుంచి మనిద్దరమే ముందు కెళ్ళగలిగితే మన పథకం సక్సెస్ అవుతుంది. మన దగ్గర ఎటూ 'పిస్టల్స్' వుంటాయి కాబట్టి భయపడాల్సిన అవసరంలేదు. అంతగా అవసరమనిపిస్తే గూడెం శివార్లలో వున్న మన 'గార్డు'లను విజిల్స్ వేయడం ద్వారా ఎలర్ట్ చేయవచ్చు. దీనిని మనం ఖచ్చితంగా అమలుపరగలిగితే 'వేటగాళ్ళ'ను సులభంగా పట్టుకోవచ్చు అంటూ పటిష్టమైన పథకాన్ని వివరించాడు 'ప్రతాప్'.

అతని సునిశిత తెలివి ముందు 'ధనంజయ్' తలదించక తప్పలేదు. అతని పథకాన్ని అంగీకరిస్తూ "అయితే, ఎన్నిగంటలకు మనం ఆ ప్రదేశాన్ని చేరాల్సి వుంటుంది" వాచ్ చూస్తూ అడిగాడు 'ధనంజయ్'.

ఇవ్వాళ అమావాస్య. చిమ్మచీకటి వాతావరణం వేటగాళ్ళకు అవసరం. అంటే, మనం కాస్త ముందుగా పదకొండు గంటలకు స్పాట్‌ను సమీపించగలిగితే అక్కడ పరిస్థితి మనకు అనుకూలిస్తుంది" ఉపయుక్తంగా చెప్పాడు ప్రతాప్.

'ప్రతాప్' తెలివికి మనసులో ఆశ్చర్యపోయాడు 'ధనంజయ్'

'ప్రతాప్' చాలా సిన్సియర్ ఫారెస్టర్. ఎక్కువ కాలంగా అదే ఏరియాలో వుంటున్నందున పరిసరాలు, అక్కడి మనుషుల గురించి అతనికి చాలా బాగా తెలుసు. అడవిలోని ప్రతి గుట్టా, పుట్టా, చెట్టూ అతడి కనుకొలకల్లోనే వుంటాయి. కాని, ఇటీవల వేటగాళ్ళ బెడద ఎక్కువై స్మగ్లింగ్ జోరందుకోవడంతో శిక్షణాయుతమైన సిబ్బందితో పాటు 'స్పెషల్ రేంజ్ ఆఫీసర్'గా 'ధనంజయ్'ను ఆ ఏరియాకు పంపించింది ప్రభుత్వం.

సుశిక్షితులు, నమ్మకస్తులైన ఇద్దరు స్పెషల్ గార్డులను పిలచి వాళ్ళను గూడెంకు తూర్పు శివార్లలో సిద్ధంగా వుండమని చెప్పి పంపించాడు 'ప్రతాప్'.

అరగంట తర్వాత ఆయుధాలతో ఆఫీసర్లిద్దరూ అడవి మార్గం పట్టారు.

'అడవి' అమావాస్య చీకట్లో అగాధంగా వుంది.

టార్చిలైట్ వెలిగించే అవకాశం లేదు. అయినా ఆ ప్రదేశమంతా 'ప్రతాప్'కు చిరపరిచితమైనం

దువ. అతడు ముందు నడుస్తుంటే 'ధనంజయ్' అనుసరించాడు. వారికి, శబ్దగ్రాహ్యం కూడా మార్గ దర్శకమైంది.

పొదలు, బండరాళ్ళను స్పర్శజ్ఞానంతో అధిగ మిస్తూ మౌనంగా ముందుకు సాగారు. అడవిలోని జీవసంపదను హరించి వాటి చర్మాలు, దంతాలు, కొమ్ములు, గోర్లు లాంటి అతి విలువైన భాగాలను విదేశాలకు తరలించేవారిని, వారికి సహకరించే వేటగాళ్ళను ఆటకట్టించే పట్టుదల 'ప్రతాప్'లో పటిష్టంగా వుంది. కేవలం ఇసుకల్లు, చిల్లర డబ్బుల కోసం ప్రాణాలొడ్డేందుకు సిద్ధపడే వేటగాళ్ళ అజ్ఞానం స్మగ్లర్లకు కోట్ల పంటలు పండిస్తుంది.

** ** **

రాత్రి పదకొండు గంటలౌతోంది. గూడె మంతా నిద్రలో మునిగింది. ఆరుబయట నులక మంచం మీద నిద్రించే 'మల్లి'ని టార్చిలైట్ వెలుగులో తనివితీరా చూశాడు 'మల్లి' మగడైన పులిరాజు. అడవి అందాన్ని ముద్దచేసి మలిచిన సౌందర్యంతో 'పులిరాజు' గుండెల్లో గుబులు రేపింది. తనివితీరని ఆతడి తమకం మరులు తెచ్చింది. తట్టుకోలేని తనువును మభ్యపెట్టేందుకు 'బూర'లోని 'ఇసుకల్లు'ను పూరా తాగి మత్తులో ముందుకు నడిచాడు 'పులిరాజు'.

** ** **

ఆకాశంలో చుక్కలు మసకదేలాయి. చిన్నపాటి పురుములు కూడా వినిపిస్తున్నాయి. ధనంజయ్, ప్రతాప్ లిద్దరూ అడవిలో చికాకు దారిలో తంటాలుపడుతూ ముందుకెడుతున్నారు. దాదాపుగా జింకల కోనకు చేరుకొన్నారు. ముందుకెడుతున్న ప్రతాప్ ఆగి చిన్నగా చెప్పాడు. 'సార్! నిన్న కోనకు అటువైపున జింకల వేట జరిగింది. రోజూ, ఒకే ప్రాంతంలో వేట జరుపక పోవడం వేటగాళ్ళకున్న చాకచక్యం. అలా చేయడం ద్వారా డిపార్ట్‌మెంట్‌ను తప్పుదారి పట్టిస్తారు" అంటూ శత్రువుల పథకాన్ని వివరించాడు.


"అయితే, మనముందు కర్తవ్యం...?" ప్రశ్నార్థకంగా చూశాడు ధనంజయ్. "నా అంచనా ప్రకారమైతే మనం ప్రభుత్వానికి ఇక్కడే నిరీక్షించడం మంచిదనుకొంటున్నాను" అంటూ తన ఆలోచనను తెలియజెప్పాడు 'ప్రతాప్'.

'యు ఆర్ కరెక్ట్'. వేటగాడు తన తలకు కట్టుకున్న టార్చిలైట్ ఫోకస్ అవుతుంది కాబట్టి మనం ఈ సురక్షిత ప్రాంతంలోనే ఎదురు చూడడం మంచిది. వేటగాడు ఎటువైపునుంచి వచ్చినా మనకు దొరికిపోతాడు" అంటూ తన అంగీకారాన్ని తెలిపాడు రేంజ్ ఆఫీసర్ 'ధనంజయ్'.

నక్కల అరుపులు వికృతంగా వినిపిస్తున్నాయి.

బిక్కచచ్చిన కుందేళ్ళు పొదల్లోకి దూరుతూ చప్పుళ్ళు చేస్తున్నాయి. ఉత్కంఠతో ఆఫీసర్లిద్దరూ వేటగాళ్ళ ఆచూకీ నిరీక్షిస్తున్నారు. ఇద్దరి నాలుగు కళ్ళు నలుదిక్కులుగా విస్తరిల్లి పరికిస్తున్నాయి.

## మాధురీ మంచితనం



సౌదాగర్ సినిమా కోసం కొత్త పిల్ల కోసం తిరుగుతున్న సుభాష్‌ఘైకు మాధురీదీక్షిత్ ఒక పేరు సూచించిందట. ఆమే మనీషాకోయిరాలా. మాధురీ, మనీషా ఫోటోలు పంపగానే ఆమెను ఓకే చేశాడు ఘై.

'ప్రతాప్' కళ్ళు విప్పారాయి.

– దూరంగా టార్చిలైట్ ఫోకస్ పొదల సందుల్లోంచి కనిపించింది. వెంటనే, తను అలర్ట్ అవుతూ 'సార్! బి రెడీ. కొద్దిదూరం ముందుకెడితే కాస్త ఖాళీ ప్రదేశం వుంది. ఆ సమీపంలో కళ్ళి దగ్గరలోని పొదల్లో పొంచి వుండడం మంచిది. జంతువు చర్మం తీసేందుకు అది అనువైన ప్రదేశం కాబట్టి వేటాడిన జంతువును అక్కడకు ఈడ్చుకొస్తారు. అదే సమయంలో మన రైడింగ్ సఫలితాన్నిస్తుంది. రెండ్‌హాండెడ్‌గా దొరికిపోతాడు" చెప్పాడు ప్రతాప్. అంతలోనే–

'ధనేల్' మని పేలిన తుపాకి శబ్దం వినిపించింది. మృగ మరణనాదం అరణ్యంలో ప్రతిధ్వనించింది. చెట్ల కొమ్మల్లోని పక్షులు జడపురెక్కలు టపటపలాడించాయి. చిరుజీవులు చిమ్మ చీకట్లో చిటుకు చూపులు చూశాయి.

'ప్రతాప్' చకచకా ముందుకు నడిచాడు. అయిదు నిమిషాల్లో ఇద్దరు ఆ ప్రదేశాన్ని సమీపించారు. ఊహించినట్లుగానే ఏదో మృత మృగాన్ని ఈడ్చుకొస్తున్న చప్పుడయ్యింది. పొద వెనుక దాగారిద్దరూ. ఆకాశంలో మెరుపు మెరిసింది. స్పష్టంగా మెరుపు వెలుగులో కనిపించిన ఆ వేటగాడు–

## వీరాభిమాని

ఇటీవల ఒక సినిమా షూటింగ్ కోసం గోవా వెళ్లింది రవీనా బోయ్‌ఫ్రెండ్ అక్షయ్‌కుమార్తో సహా. అక్షయ్‌కుమార్ పక్కనే వున్నా పట్టించుకోకుండ



రవీనా వీరాభిమాని ఒకరు ఆమె వెంట వెంటే తిరుగాడట. చివరికి రవీనాకి ఏర్రెత్తి ఏంటయ్యా నీ సమస్య అని దులిపేసిందట. అతడు ఒక ఫోటో తీసుకుంటానని అంటే ఏకళనుందో అనుమతించింది.


## అద్భుత సిద్ధ ఉంగరం ఉచితం




మా ఈ మహిమాన్వితఉంగరాన్ని ధరించుటవల్ల లేదా దగ్గర ఉంచుకున్నా కూడా మీ సమస్త కోర్కెలు తీరగలవు. మీరు కోరుకున్న స్త్రీ లేదాపురుషులు మీ వశమవగలరు, పరీక్షలయందుఉత్తీర్ణత, కోర్టు వ్యవహారము లందు జయము, వ్యాపారము నందు అధిక లాభములు, కోరుకున్న వివాహము, ఋణ విముక్తి, ఉద్యోగ ప్రాప్తి, అన్ని వ్యవహారము లందు జయము, శత్రువుల నాశనము మొదలగు నవేకాక అన్ని సమస్యలూ తీరిపోగలవు. మీ పేరు, రాశి, జన్మనక్షత్రము వ్రాస్తూ, మీకోరిక ఏమిటో తెలియజేస్తూ ఉచిత ఉంగరమున కొరకై మా ఆశ్రమమును సంప్రదించగలరు.

**KONARK ASHRAM (P5)**
P.O.: LALBIGHA (GAYA)

'పులిరాజు'. గురిచూసిన పిస్టల్ గుండు బయటకు రాకుండానే ఆగిపోయింది.

"ప్రతాప్, కమాన్– కేరీ ఆన్" అంటూ తొందరించాడు ధనంజయ్ చిన్నగా. 'ప్రతాప్' ఆలోచిస్తున్నాడు. పెళ్లయి రెండు నెలలు నిండని కొత్త పెళ్ళికొడుకు.... " 'మల్లి' మగడు.....". వాడు, మనకు వంట చేసే 'మల్లి' మొగుడుపోర్ అంటూ బాధగా చెప్పాడు 'ప్రతాప్'. అలాగని అతడు తన కర్తవ్య నిష్టను విడువలేదు. పిస్టల్ గురిపెట్టాడు– కాని 'ధనంజయ్' అతడ్ని వారిస్తూ...

"చూడు మిస్టర్ ప్రతాప్. కేవలం, వేటగాడ్ని పట్టుకోవడం – చంపడం అనేది మన ధ్యేయం కాకూడదు. అతడి వెనుకనున్న స్మగ్లింగ్ ముఠాను అంతం చేయందే మూలసమస్య పరిష్కారం కాదు" అంటూ తన ఉద్దేశం చెప్పాడు.

"మరి ... ఇప్పుడు మనం..." అనుమానంగా చూశాడు ప్రతాప్.

ధనంజయ్‌లో మెరుపులాంటి ఆలోచన మెరిసింది. "నీవు, అతడి కదలికలను గమనిస్తూ ఫాలో చేస్తూండు. నేను అటువైపు వెళ్ళి అసలు ముఠాకోసం అన్వేషణ ప్రారంభిస్తాను. నీకేదైనా ఆపద కలిగితే విజిల్‌ద్వారా మన గార్డులను ఎలర్ట్ చెయ్" అంటూ చరచరా వెనుకకు నడిచాడు 'ధనంజయ్'.

*** ** **

"అబ్బా! ఏటిమావా... అల్లరైపోతుండవు. నిద్దట్లో నలత పెట్టేత్తాండవు... సిగ్గేసి నన్ను సంపేత్తాండవు" గోముగా అంది మల్లి. అమావాస్య చీకట్లో ఆరుబయలు నులకమంచం అల్లరైపోతుంటే కనిపించని అందాల విందు కండరాల పొందికలో కలగలిసి పోయింది.

'శృంగారం' చీకట్లో నంత చిందులేసింది.

'నవ్వ' గాలికి 'జివ్వు'మన్న 'మల్లి' తనువు ఏటి మావ గియ్యాల గిట్టాగ రెచ్చిపోతుండవు" అంటూ మరింత మొగ్గలేసింది. చీకటే సింగారమై సిగ్గులే పారబోసుకుంది. అగ్గిరేపని నవ్వగాలి 'మల్లి' ముద్దులు మళ్ళీ మళ్ళీ కోరుకుంది. కాని, నింగి నంట నిలువెల్ల మెరిసింది మెరుపురూపంలో క్షణం వెలుగు బుగ్గయిన 'మల్లి' నిండు బ్రతుకును నిలువుటద్దంలో చూపింది.

వలపార బోసుకున్న యువతి మెరుపు వెలుగులో అదిరిపడింది. తన తనువు కొల్లగొట్టబడిందని గ్రహించింది. వీడు, తను మనువాడిన మగడు 'పులిరాజు' కాడని తెలుసుకొనిన 'మల్లి' నోరు తెరచి పెనుకేక వేయబోయింది. కాని, ఆమె ఆర్తనాదం బయటకు రాకుండా నోరు నొక్కబడింది.

అతడు తన మగడు కాడని, తాను మోసపోయానని గ్రహించేలోపే ఆమె మైలపడింది. అంతలోనే –కొద్ది దూరంలో కలకలం వినిపించింది. ఫారెస్టు సిబ్బందికి అందకుండా తప్పించుకున్న 'పులిరాజు' సుడిగాలిలా తన గుడిసె ముందుకొచ్చాడు. కన్నుగానని ఆ చీకట్లో మరోసారి మెరిసింది. ఆ



## స్వదేశి పరదేశి

ఆసియాలో అత్యంత ప్రముఖ వ్యక్తులతో ఇంటర్వ్యూ కార్యక్రమాన్ని బిసిటివి ప్రతిరోజూ అర్థగంట ప్రచారం చేస్తోంది. ఇందులో భారతదేశం నుండి ఆమీర్‌ను ఎన్నుకున్నారు. ఏ కారణం చేతనో?

వెలుగులో తన 'మల్లి' ఒక దుర్మార్గుడి చేతిలో పెనుగులాడుతోంది. మగవాలి మరో మగవాడిచేత మైలపడిందని గ్రహించాడు. కాని వెనుక ఫారెస్ట్ ఆఫీసర్ 'ప్రతాప్' తన గార్డులతో కలసి తనను వెంటాడి వస్తున్నాడు. ఇక్కడ, మరో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ తన మగవాలిని మైలపరిచాడు. ఇక కాలయాపనకు సమయం లేదని తలంచిన 'పులిరాజు' మరొక్క క్షణం ఆలస్యం చేయకుండా ముందుకురికి 'ధనంజయ్' మీద దుమికాడు. పిడిగుద్దులతో అతడిని పడగొట్టాడు.

'పులిరాజు' పిడిగుద్దుల దెబ్బకు 'ధనంజయ్' గుడ్లు వెళ్ళొచ్చాయి. ఇక ఆలస్యం చేస్తే తన ప్రాణాలకే ముప్పు తప్పదని గ్రహించాడు ధనంజయ్. నులక మంచంమీద పడివున్న తన పిస్టల్‌ను దొరకబుచ్చుకున్నాడు. మరో మెరుపు వెలుగులో గురిచూసి కాల్చాడు. 'పులిరాజు'ను తన సిబ్బందితో తరుముకొంటూ అక్కడకు ప్రవేశించిన 'ప్రతాప్' అర్ధనగ్నంగా వున్న 'ధనంజయ్'ను గమనించాడు. అతని ఆశ్చర్యం 'పులిరాజు' వేసిన చావుకేకతో కలిసిపోయింది.

'ప్రతాప్' చేతిలోని టార్చిలైట్ ఆరిపోయింది.

'మల్లి' గుడిసెలోంచి వంటిమీద బట్టలు కప్పుకొచ్చే లోపలే మగడి ప్రాణాలు 'మాన' మనుగడను ప్రశ్నిస్తూ నేలమీద కొట్టుకొంటున్నాయి.

ఊహించని విధంగా జరిగిన ఈ హఠాత్ పరిణామానికి నివ్వెరపోయిన ధనంజయ్ క్రిందపడి వున్న తన ఖాకీ ప్యాంట్ తగిలించుకున్నాడు. వెంటనే తడబాటును సర్దుకొంటూ–

వేటగాడు 'పులిరాజు' ఎన్‌కౌంటర్! అంటూ పెద్దగా అరిచాడు.

కొత్త పెళ్ళికొడుకయిన తన మగడిమీద కుప్పకూలిపోయింది 'మల్లి'. కొనవూపిరిలో కూడా 'ఎన్‌కౌంటర్' అనే మాట వినిపించి తన కళ్ళతో చీకట్లను చీల్చుతూ 'ప్రతాప్' వైపు చూశాడు 'పులిరాజు'. టార్చి వెలిగించాడు 'ప్రతాప్'– 'పులిరాజు' చూపు నిశ్చలంగా తనవైపే చూస్తోంది– అతడి విగత జీవానికి ఆశాకిరణంగా!

'మల్లి' ప్రశ్నిస్తోంది. "నా మగడు ఏం పాపం చేశాడు. నా తొలి చూలు పంటనైనా చూడనీకుండా ఆడినెందుకు కాల్చి చంపారు?" అంటూ మల్లి రోదిస్తోంది.

'ధనంజయ్' క్రూరంగా నవ్వాడు. "చట్ట విరుద్ధంగా అడవి మృగాలను వేటాడి చంపడమే నీ భర్తచేసిన నేరం. అందుకే, ఎదురుకాల్పుల్లో మరణించాడు. నీ భర్త– ఎన్‌కౌంటర్‌లో మరణించాడు" అంటూ ప్రకటించాడు.

ఈ నీచ ఆరోపణకు 'ప్రతాప్'లో ఆశ్చర్యం, దుఃఖం రెండూ కలగలిశాయి. 'ధనంజయ్' తన క్రూరమైన ఆలోచనతో తనను తప్పుదారి పట్టించాడని గ్రహించాడు.

కాని,

'మల్లి' ప్రశ్నిస్తోంది!

"నా మగడు అడవి మృగాలను చంపాడు. అందుకే, శిక్షించారా?" నిలదీసింది.

"అవును నీ మగడు అడవి మృగాల్ని వేటాడి చంపుతూ చట్టాన్ని ధిక్కరించాడు. పైగా డిపార్ట్‌మెంట్ ఆఫీసర్లపైకి కాల్పులు జరిపాడు" అంటూ క్రూరంగా ఆరోపణ చేశాడు 'ధనంజయ్'.

'మల్లి' కన్నీటి కళ్లు ఎరుపెక్కాయి.

"అయితే, కేవలం – అడవి జంతులను చంపినందుకే నా మగడికి మరణశిక్ష విధిస్తే– మరి, పాటి మనిషిని చంపినోడికి ఎట్టాంటి శిక్ష విధిస్తారు?" నిలదీసి గర్జించింది 'మల్లి'.

"అర్ధరాత్రి అడ్డదారిలో అన్యాయంగా నా మానాన్ని దోచుకొని నా మగడ్ని హత్యచేసి నోడికి ఏం శిక్ష విధిస్తారు." మల్లి నిలదీస్తోంది. ఆమె గుండె గొంతులోంచి నూటిగా ప్రశ్నిస్తోంది.

'ప్రతాప్' ఆలోచిస్తున్నాడు. అడవి మృగాల వేట ఆటవిక చర్య అని చట్టం చెబుతోంది. కాని, స్త్రీ మానం దోచుకుని అదే స్త్రీ భర్తను ప్రభుత్వ 'పిస్టల్'తో కాల్చి చంపండి..?

అతడి చేతుల్లో బిగుసుకున్న పులిరాజు తుపాకి స్థిరంగా ప్రేలింది.

తుపాకిగుండు 'ధనంజయ్' గుండెల్ని చీల్చింది.

వెంటవున్న గార్డులు కంగారుగా ప్రతాప్ వైపు చూశారు.

"వేటగాళ్ళ ఎదురుకాల్పుల్లో 'స్పెషల్ రేంజ్ ఆఫీసర్' ధనంజయ్‌గారు మరణించారు" నిశ్చలనంగా పలికాడు 'ప్రతాప్'. కొనవూపిరితో 'ప్రతాప్' మాటలు విన్న 'ధనంజయ్' చివరిశ్వాస వదిలాడు.

"అవును దుండగుల్ల ఎదురుకాల్పుల్లో మన రేంజ్ ఆఫీసర్‌గారు మరణించారు" గార్డులందరూ తలెత్తి చెప్పారు.

తూర్పున వేగుచుక్క పొడిచింది.